**కథ**

''ఏమిటండీ! మీరు మరీను! ప్రతీ విషయం లోను ఇలా అమ్మాయిని వెనకేసుకుని రావడం వల్లే అది అంత మొండిగా ప్రవర్తిస్తోంది!'' అంది సునంద.

''ఇప్పుడు సావిత్రి ఏం తప్పు చేసిందని అమ్మాయిని సాధిస్తున్నావ్!'' అన్నాడు కేశవశర్మ.

# నిరీక్షణ

''ఏం చెయ్యకపోవడం ఏంటండీ? మీరు కాదు అనుకునే కదా మన పెళ్లి అయిన తరువాత కట్టుబట్టలతో ఆ ఇంటి నుండి బయటకు వచ్చేసేరు! ఈ పద్దెనిమిది సంవత్సరాల్లో ఏనాడైనా మీరు తిరిగి ఆ గ్రామంలో కాలు పెట్టేరా? పోనీ మీ వాళ్లు మన గురించి పట్టించుకున్నారా? అలాంటిది ఈ రోజు ఇన్నేళ్ల తరువాత మన అమ్మాయి మొగరాయుడిలా వారిమీద తగవుకి వెళ్లడం ఏం బాగుంటుంది చెప్పండి!''

''ఎందుకు బాగుండదు సునందా? అమ్మాయి కాని పని ఏం చెయ్యటం లేదు. నాయనమ్మ తనకు చెందాలని అభిమానంతో రాసిన ఐదు ఎకరాల పొలం గురించి వాకబు చెయ్యడానికి వెళ్తాను అంటోంది. వెళ్లమను తప్పు లేదు'' అన్నాడు.

''మీ సవతి తల్లి పార్వతమ్మగారి గురించి దీనికింకా తెలీదండీ! ఆవిడగారు దీనిని గుమ్మంలో కాలు పెట్టనివ్వరు. ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న పొలం వదులుకోమంటే వదులుకుంటారా? ఇది అడిగిన వెంటనే ఇదుగోనమ్మా నీ పొలం! అని దీనికి అప్పగిస్తారా?''

''జరగబోయేది ఊహించుకోవడం అనవసరం! ప్రయత్నం చెయ్యడంలో తప్పేమీ లేదు'' అన్నాడు.

''ఏది ఏమైనా అమ్మాయిని ఒంటరిగా ఆ పల్లెటూరుకి పంపడం నాకేమాత్రం ఇష్టం లేదండీ!''

''పోనీ నువ్వు అమ్మాయికి తోడుగా వెళ్లు'' అన్నాడు చిరునవ్వుతో కేశవశర్మ.

''మీరు వెళ్లనప్పుడు నాకేమిటి అవసరం? తండ్రీ కూతుళ్లు ఇష్టమొచ్చినట్లు చేసుకోండి!'' అంది ఉక్రోషంతో.

''చూడు సావిత్రీ! చింతాడ అగ్రహారంలో కోదండరామయ్యగారుంటారు. ఆయన ఆ గ్రామ కరణంగా పనిచేసేరు. అతని భార్య జానకమ్మగారు మా పినతల్లి. మా అమ్మ చెల్లెలు. కరణంగారిల్లు అంటే ఎవరయినా చెప్తారు. వారికి నేనంటే అభిమానం! మా బాబాయిగారికి లెటర్ రాసిస్తాను. వారే నీ పని చేసిపెడతారు'' అన్నాడు కేశవశర్మ.

కేశవశర్మకు ఎనిమిదేళ్ల వయసప్పుడు అతని తల్లి సావిత్రమ్మ చనిపోయింది. తండ్రి శివశర్మ వెంటనే రెండో పెళ్లి పార్వతిని చేసుకున్నారు. పార్వతి పరమగయ్యాళి.

సావిత్రమ్మకు పుట్టింటి వారు ఐదు ఎకరాల మాగాణీపొలం చింతాడ అగ్రహారంలో కొని ఇచ్చారు. కేశవశర్మ పుట్టగానే ఆమె ఆ పొలం ఫలసాయం కొడుకు చదువుకి ఉపయోగించాలని, తరువాత ఆ పొలం తన మనవరాలు అంటే కేశవశర్మకు పుట్టబోయే ఆడపిల్లకు చెందాలని పత్రాలు రాయించింది.

శివశర్మగారి రెండో భార్య పార్వతికి ఇద్దరు కొడుకులు పుట్టారు. పార్వతి కేశవశర్మను ఏనాడూ ప్రేమాభిమానాలతో సాకలేదు. అక్కకొడుకు అనే అభిమానంతో జానకమ్మగారు కేశవశర్మను చేరదీసేవారు. ఇంట్లో ఏ తినుబండారాలు చేసినా కేశవశర్మను పిల్చి పెట్టేవారు. పార్వతికిది నచ్చేదికాదు. జానకమ్మగారితో పోట్లాటకు వెళ్లేది. ఆవిడను సూటీపోటీ మాటలతో నిందించేది.

కేశవశర్మ ఏ విషయంలోనూ ఎవరితోనూ పోట్లాడేవాడు కాదు. అన్నిటికీ సర్దుకుపోయే మనస్తత్వం. డిగ్రీ పట్టాపుచ్చుకొని గవర్నమెంట్ జాబ్ సంపాదించాడు. సునందను పెళ్లి చేసుకున్నాడు. సవతి తల్లితో సరిపడక భార్యను తీసుకొని బయటకు వచ్చేసేడు. కూతురు పుట్టిన విషయం తండ్రికి ఉత్తరం ద్వారా తెలియపర్చాడు. శివశర్మగారు కానీ సవతి తల్లి పార్వతి కానీ రాలేదు. జానకమ్మగారు వచ్చారు. కేశవశర్మ కూతురికి సావిత్రి అని తన తల్లి పేరు పెట్టేడు. అక్క పేరు పెట్టినందుకు జానకమ్మగారు ఎంతో ఆనందించేరు.

సావిత్రి చురుకైన పిల్ల. మంచి ధైర్యవంతురాలు. చదువులోను ఆటల్లోనూ ఫస్ట్. ఇంటర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సంపాదించింది. మెడిసిన్ ఎంట్రెన్స్‌లోనూ ర్యాంక్ వచ్చింది. అయితే కేశవశర్మకు కూతుర్ని మెడిసిన్ చదివించగల స్తోమత లేదు. కూతురి పెళ్లి కోసం నెల నెలా కొంత సొమ్ము పొదుపు చేస్తున్నాడు. అది ఆమెను మెడిసన్ చదివించడానికి చాలదు.

లోగడ సునంద కూతురితో- ''మీ నాయనమ్మగారు నీకు ఐదు ఎకరాల పొలం రాసేరు. అది చింతాడ అగ్రహారంలో ఉంది'' అని కేజువల్‌గా చెప్పింది.

సావిత్రికి ఆ విషయం గుర్తుకొచ్చి తండ్రిని అడిగింది. దానిని తన మెడిసిన్ చదువుకోసం వినియోగించుకుంటానని అంది.

కేశవశర్మ కూతురి ప్రపోజల్ కాదనలేకపోయాడు. కోదండరామయ్యగారికి ఉత్తరం రాసి కూతురి చేతికిచ్చాడు.

ఎయిర్‌బేగ్‌లో నాలుగు జతల బట్టలు పెట్టుకొని సావిత్రి చింతాడ అగ్రహారం బయల్దేరింది. తండ్రి చెప్పిన ఆనవాళ్లు గుర్తులు జ్ఞాపకం ఉంచుకొంది. రోడ్డు పాయింట్‌లో బస్సు దిగింది. ఎదురుగా ఉన్న సన్నటి మట్టిరోడ్డు గుండా గ్రామం వైపు బయల్దేరింది. బాటకిరుప్రక్కలా ఉన్న పంట చేల మీంచి వీస్తున్న చల్లనిగాలి ఆమె శరీరాన్ని తాకి గిలిగింతలు పెట్టినట్లుందామెకు.

సావిత్రి లోగడ ఎప్పుడూ పల్లెటూరు చూడలేదు. పల్లెలో అడుగుపెట్టడం ఆమెకు అదే ప్రథమం. అందులోనూ ఒంటరిగా రావడం ఆమెకు ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. దారిలో ఆమెకు ఓ పల్లెపడుచు తలమీద పచ్చగడ్డి మోపుతో ఎదురైంది. ఆ అమ్మాయికీ ఇంచుమించు సావిత్రి వయసే ఉంటుంది. లంగా జాకెట్టు, వోణీ వేసుకుంది. ఆమె పేరు గౌరి.

''దండాలమ్మా! తవరు పట్నం నుండొస్తున్నారా? ఏ ఊరుమంది? ఎవురింటికెల్లాల? ఆరు తవకేటవుతారు?'' అని అడిగింది.

సావిత్రి ఆ అమ్మాయి ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెప్పింది.


''ఏటేటీ! తవరు కరణం బుగత గోరింటికి సుట్టరికానికొస్తున్నారా! ఆరు మా కావందులే! మా అయ్య ఆరి పాలేరు! ఆరి జరిసే ఆవుదూడ కొసవే యీ పచ్చగడ్డి బట్టుకెల్తున్నాను'' అంది.

చింతాడ అగ్రహారం కాస్త పెద్ద గ్రామమే. ఉన్నత జూనియర్ కాలేజీ, బేంకు, పోస్టాఫీసు వగైరాలు

న్నాయి.

''పెద్దమ్మగారూ! పెద్దమ్మగారూ! మడిగట్టు కున్నారేటండీ! సుబ్బా... తోలుకొచ్చినా!'' అంటూ వాకిలి ముందు ...ల్చుని కేక పెట్టింది గౌరి.

''ఓసి నీ ఇల్లు బంగారం కానూ! ఏమిటే ఆ పెడ బొబ్బలు, గావుకేకలు!'' అంటూ జానకమ్మగారు బయటకు వచ్చారు. ఆవిడకు అరవయ్యేళ్ల వయసుం టుంది. పట్టుచీర కట్టుకు పట్టు జాకెట్ వేసుకున్నారు. ము...ానికి



పసుపురాసుకుని కుంకు మబొట్టు పెట్టుకు న్నారు. తలలో మందార పువ్వు, పసిమిఛాయ శరీరం.

సావిత్రి ఎదురుగా వెళ్లి ఆవిడకు నమస్క రించింది.

''ఎవరు తల్లీ నువ్వు? ఎవరికోసం?'' అన్నారు జానకమ్మగారు సావిత్రిని ఆశ్చర్యంగా చూస్తూ.

''నా పేరు సావిత్రి! కేశవశర్మగారి అమ్మా యిని'' అంది.

''ఏమిటీ! నువ్వు మా కేశవ కూతురివా తల్లీ!'' అని సావిత్రిని ఆప్యాయంగా అక్కున చేర్చుకొని ముద్దాడేరు. ''నీ నామకరణం నాడు నిన్ను ...ాసేను. అమ్మా నాన్నా బాగున్నారా? అవునూ? ...ల్లేరి?'' అన్నారు.

''వాళ్లు రాలేదు నాన్నమ్మా! నేనే వచ్చాను''

''ఏమిటీ నువ్వు ఒంటరిగా వచ్చావా?'' అని ఆశ్చర్య పడి సావిత్రిని లోనికి తీసుకొని వెళ్లారు.

అది పాతకాలం మండువా నడివాకిలి ఉన్న ఇల్లు.

''ఏవండోయ్! మిమ్మల్నే! ఎవరొచ్చారో చూడండి'' అన్నారు.

''ఎవరొచ్చారే?'' అంటూ కోదండరామయ్యగారు వచ్చారు.

ఆయన అప్పుడే జపం ప...గించుకొని వచ్చారు. ఇంకా పట్టుపంచెతోనే ఉన్నారు. నుదుట విభూది. ఆయన వయసు 65 ...

''మన కేశవ కూతురు సావిత్రి!'' అంటూ ఆ...కు పరిచయం చేసేరు.

సావిత్రి ఆయనకు నమస్కరించింది. ఆయన దీవించేరు.

**రావి-ఎస్-అవధాని**

''నాన్నా అమ్మా రాలేదా? నువ్వు ఒంటరిగా వచ్చావా? వాడు ఈ ఊరు రాడమ్మా! నా... తెలుసు. వాడికి పౌరుషం జాస్తీ! మాట పట్టింపు పంతం ఎక్కువ!'' అన్నారు నిష్ఠూరంగా.

''అదేం లేదు తాతయ్యా! ఆఫీసు ... ఎక్కువ! లీవుదొరకలేదు''

''పోనీలే తల్లీ! ఈ ముసలివాళ్లని చూసేందుకు నువ్వు అభిమానం... వచ్చావు! అదే చాలు'' అన్నారు.

ఇంతలో ఇద్దరు పిల్లలు ప... అబ్బాయి. పన్నెండేళ్ల అమ్మాయి వచ్చారు.

''రండ్రా! వీడు మా ...వడు జయరాం, ఇది మనవరాలు సుమతి. మీ అక్క సావిత్రి'' ... పరిచయం చేసేరు.

''కామేశ్వరీ'' అని కోడల్ని పిల్చి ''మా సావిత్రి అక్క మన...రాలు. ఈమె పేరు కూడా సావిత్రి..''

''అంటే శివశర్మ పెదనా... గారి..''

''పెద్దకొడుకు ... కేశ... కూతురు'' అన్నారు జానకమ్మ గారు.

''అత్తయ్యా! ఈ అమ్మాయి ముఖం ఎక్కడో చూసినట్లు గుర్తు!''

''ఎక్కడో కాదమ్మా పేపర్లో! నీ ఫొటో పేపర్లో వేసేరు కదూ!'' అంది సుమతి.

సావిత్రి చిరునవ్వు నవ్వింది.

''చూసేరా నా మనవరాలి గొప్పతనం! మీరూ అంత బాగా చదవాలి'' అన్నారు జానకమ్మ గారు.

కామేశ్వరి లోనికి వెళ్లి గ్లాసుడు చిక్కటి పాలు తెచ్చి సావిత్రికిచ్చింది.

''నాలుగు గంటలు బస్సు ప్రయాణం చేసి వచ్చావు! స్నానం చేస్తావా తల్లీ?'' అన్నారు జానకమ్మగారు.

సావిత్రి చేస్తానని బట్టలు తీసుకొని స్నానం చేసి రావడానికి వెళ్లింది.

జానకమ్మగారి కొడుకు విశ్వనాథం పొలం నుండి వచ్చేసరికి పిల్లలిద్దరూ తండ్రికి ఎదురుగా వెళ్లి ''నాన్నగారూ! అక్క వచ్చింది!'' అన్నారు.

అతనికి వారి మాటలు అర్థం కాక తల్లివంక చూసేడు.

''అదేరా! మీ కేశవ అన్నయ్య కూతురు సావిత్రి వచ్చింది'' అన్నారు.

''అన్నయ్యా వదినా రాలేదా?''

''లేదురా! ఆ అమ్మాయి ఒంటరిగా వచ్చింది''

''సావిత్రీ!'' విశ్వనాథం ఆశ్చర్యంగా పలకరించి కుశల ప్రశ్నలు వేసేడు. సావిత్రి వారి ఆప్యాయతకి, అభిమానానికి ఉక్కిరిబిక్కిరైంది. వారిని తను వచ్చిన విషయం చెప్పి తండ్రి ఇచ్చిన లెటర్ తాతగారికిచ్చింది.

కోదండరామయ్యగారు ఉత్తరం బయటకు చదివి భార్యకు కొడుక్కి వినిపించేరు.

''మీ తాతగారు శివశర్మగారు ఎదురింట్లోనే ఉన్నారు. నువ్వు వెళ్లి ఆయనతో మాట్లాడతావా?'' అన్నారు చిరునవ్వుతో.

''బావుందండీ మీ వరస! చిన్నపిల్ల అది వెళ్లి మాట్లాడాలా? పెద్దవారు మీరు వెళ్లి మాట్లాడతారనే కదా పాపం కేశవ మీకు ఉత్తరం రాసి పంపేడు. ఆ పిల్ల ఇంత దూరం వచ్చింది. లేదంటే తను నేరుగా అక్కడికే వాళ్ల తాతగారింటికే వెళ్లేది కదా!'' అన్నారు జానకమ్మగారు.

''సరేలేవోయ్! ఏదో కేజువల్‌గా అన్నాను అంతే! ఒరేయ్ జయరాం! పెద్ద తాతగారు ఇంట్లో ఉన్నారో లేదో చూసిరా!'' అని మనవడికి చెప్పి పంపేరు.

వాడు పరుగు పరుగున వెళ్లి చూసొచ్చి ''ఉన్నారు'' అన్నాడు.

కోదండరామయ్యగారు బట్టలు మార్చుకొని బయలుదేరబోతుండగా శివశర్మగారు వచ్చేరు. ఆయన కోదండరామయ్యగారి కంటే ఐదు ఏళ్లు పెద్ద. మనిషి ఎంతో నీరసించి ఉన్నారు.

''ఏమిటి కోదండం! నా కోసం కబురు పంపేవు?'' అన్నారు.

''అబ్బే లేదండీ అన్నగారూ! కూర్చోండి! మీరు ఇంట్లో ఉన్నారో లేదో చూసి రమ్మన్నాను. వాడు నా మాట వినిపించుకోకుండా మిమ్మల్ని పిల్చుకొచ్చాడు'' అని నొచ్చుకున్నారు.

''ఇందులో వాడి తప్పు ఏమీ లేదు కోదండం! వాడు వచ్చి మీరు ఇంట్లో ఉన్నారో లేదో మా తాతగారు చూసిరమ్మనమని చెప్పేరు అన్నాడు. ఎందుకురా? ఎవరైనా వచ్చారా? అంటే కేశవ పెదనాన్న కూతురు సావిత్రి అక్క వచ్చింది అని చెప్పేడు. ఉండబట్టలేక నేనే బయల్దేరి వచ్చాను'' అన్నారు.

జానకమ్మగారు సావిత్రిని తీసుకొచ్చి బావగారికి పరిచయం చేసేరు. సావిత్రి తాతగారికి నమస్కరించింది. శివశర్మగారు మనవరాలిని దీవించి ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మనవరాలికి మెడిసిన్ చదవడానికి సీటు వచ్చిన విషయం విని ఆనందించేరు. కోదండరామయ్యగారు ఆయనకు కేశవశర్మ రాసిన ఉత్తరం చూపించేరు.

''చూడమ్మా సావిత్రీ! మీ తాతగారు ఎంతో నిజాయితీగల వ్యక్తి! మీ నాన్న నువ్వు పుట్టిన విషయం తెలియజేయగానే ఆనాటినుండీ మీ నాయనమ్మగారు నీ పేరరాసిన పొలం ఫలసాయం సొమ్ము ఏటా నా చేతికిస్తున్నారు. నేను దానిని నీ పేర బేంక్‌లో వేస్తున్నాను. అది ఈనాటి వరకూ అసలు, వడ్డీ డిపాజిట్ల రూపంలో ఉన్నది. మొత్తం నాలుగు లక్షల పాతికవేలు. అంతే కాదు మీ నాయనమ్మగారు ఆమె పుట్టింటి వారు ఇచ్చిన బాలతొడుగు పాతిక తులాల బంగారు నగలు మీ అమ్మకు తరువాత అవి నీ పెళ్లిలో నీకు చెందాలని కోరేరు. మీ నాయనమ్మగారు పోయిన తరువాత మీ తాతగారు ఆ నగలు నా వద్ద ఉంచేరు. మీ నాన్న పెళ్లిలో వాటిని మీ అమ్మకు ఇవ్వాలనుకున్నారు. కానీ పరిస్థితుల ప్రభావం వల్ల ఇవ్వలేదు''

'మనిషికి ప్రథమ శత్రువు డబ్బేనమ్మా! అది భార్యాభర్తల మధ్య, తల్లీ పిల్లల మధ్య, తోబుట్టువుల మధ్య విరోధం సృష్టించి మనుషుల్ని వేరు చేస్తుంది. మమతానురాగాలను చంపుతుంది. అందుకు మీ తాతగారినే మనం ఉదాహరణగా చూపొచ్చు. వృద్ధాప్యంలో తోడుగా ఉండాల్సిన వారి రెండో భార్య, పిల్లలు యీయన్ని ఏకాకిని చేసి విడిచి వెళ్ళింది డబ్బు కోసమేనమ్మా! ఆయన అభిమానవంతుడు! జీవితం చివరి దినాల్లో పట్టెడు అన్నంకోసం చేతులు కాల్చుకుంటున్నారు. మీ తాతగారు తనకు ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని అవమానాలు పొందినా నీకు చెందాల్సిన ఆస్తి నీకు అందజేసి తన భార్య చివరి కోరిక తీర్చాలని నిరీక్షిస్తున్నారు.''

'కోదండం! చిన్న పిల్లతో ఆ విషయాలన్నీ ఎందుకు చెప్పడం? అవతల బేంక్ మూసేస్తారు పద అమ్మాయి పేర డి.డి. తీసుకొని వద్దాము'' అన్నారు శివశర్మగారు.

''ఇప్పుడు అంత తొందరెందుకు అన్నగారూ! బేంకు పని సావకాశంగా రేపు చూడొచ్చుకదా!''

''ఒద్దు కోదండం! మరో ఇరవై నాలుగు గంటలు ఈ నిరీక్షణ నేను భరించలేను. నాకు వెంటనే విముక్తి కావాలి'' అన్నారు.

కోదండరామయ్యగారు ఆయనతో బేంకుకి వెళ్లి పని ముగించుకొని వచ్చారు.

''అమ్మా సావిత్రీ! ఇదిగో డి.డి., నగలు, పొలం కాగితాలు'' అని వాటిని మనవరాలి చేతుల్లో ఉంచేరు. ''మీ నాయనమ్మ ముందు చూపు ఉన్న పుణ్యస్త్రీ! నీ డాక్టరు చదువుకు తగిన ఏర్పాటు ముందుగానే చేసింది. నువ్వు బాగా చదివి మంచి డాక్టరుగా పేరు తెచ్చుకో తల్లీ!

ఈనాటికి నా భార్య చివరి కోరిక తీర్చగలిగేను.'' అని ఇంకా ఏమో చెప్పబోయేరు శివశర్మగారు.

''ఆగండి తాతయ్యా! మీరు నాయనమ్మ కోరిక సక్రమంగా తీర్చలేదు'' అంది సావిత్రి.

''అదేమిటమ్మా నా ఇన్నాళ్ల శ్రమ...నిరీక్షణ..''

''వృధా కాకూడదు తాతయ్యా! నాయనమ్మ కోరిక ప్రకారం మీరు ఈ నగలు ఆవిడ కోడలికివ్వాలి! నాకు కాదు యివ్వవలసింది! తరువాత ఇవి మా అమ్మ ద్వారా నా పెళ్లిలో నాకు చెందొచ్చు! రెండోది పొలం సొమ్ము వగైరాలు ఆవిడ మనవరాలుకివ్వమన్నారు కదా? నేను మీ మనవరాలును... మీకు తెలుసా?'' అంది సావిత్రి.

సావిత్రి మాటలకు అందరూ కాస్త బిత్తరపోయారు.

''అదేమిటమ్మా! కేశవ ఉత్తరం... మరి నువ్వు..'' అనబోయిన కోదండరామయ్యగారు సావిత్రి కళ్లల్లోకి చూసి ఆ అమ్మాయి అభిప్రాయం చప్పున గ్రహించేరు. సావిత్రి తెలివికి మనసులోనే ఆమెను అభినందించేరు.

''అన్నగారూ! సావిత్రి చెప్పింది నిజం! ఈ రోజుల్లో మనం మన జాగ్రత్తలో ఉంటే మంచిది. మీరు వీటిని మీ కొడుకు కేశవశర్మ సమక్షంలో మీ చేతులతో మీ కోడలుకి, మనవరాలుకి ఆ వస్తువులు వారికి అందజేస్తేనే మీ భార్య చివరి కోరిక సక్రమంగా నెరవేర్చినవారవుతారు. వెంటనే మీరు మీ కొడుకు వద్దకు ఈ అమ్మాయిని తీసుకొని వెళ్లడానికి సిద్ధం అవండి! మీకు తోడుగా మా అబ్బాయి విశ్వనాథాన్ని తీసుకెళ్లండి!'' అన్నారు కోదండరామయ్యగారు.

తోడల్లుడి సలహా కాదనలేకపోయారు శివశర్మగారు.

★

